## ఈ వారం కథ

రవీంద్రభారతి జనంతో కిటకిటలాడుతోంది. స్టేజిని తోరణాలతో అలంకరించారు. వాలంటీర్లు గుమ్మాల దగ్గిర నిలబడి వి.ఐ.పిలని ముందు సీట్లలోకీ, మిగిలిన వాళ్ళని వెనక సీట్లలోకీ పంపుతున్నారు.

తెరలేచింది. రసమయి కార్యదర్శి యం.కె.రాము మైక్ ముందుకు వచ్చి సభకు స్వాగతం చెప్పాడు- పాట కచేరీ చేయబోయే వాద వినోదినిని సభకు పరిచయం చేశాడు-



వయొలిన్, వీణ, మృదంగ వాయిద్యకారులు, శృతులు సరిచూస్తున్నారు. నాద కూడా తంబూర శృతి చేసుకుంది. జనాన్ని చూడగానే ఒక్కక్షణం భయపడినట్లనిపించింది. అంతలో మనసును అంతర్ముఖం చేసుకుని విఘ్నేశ్వర ప్రార్థన ప్రారంభించింది.

సభ నిశ్శబ్దమయింది. తన అంతరంగంలో నినదించే నాదాన్ని అందుకోవాలని ఆరాటపడుతూ అందుకొన్న దానిని తన స్వరంతో పలికిస్తూ పాడుతోంది నాద వినోదిని. ఆమె శాస్త్రాన్నే అనుసరిస్తున్నా స్వరకల్పన ఆమె సొంతం అనిపిస్తోంది. అపూర్వమనిపిస్తోంది. పాట కచేరీ దాదాపు గంటన్నర సాగింది. పాటకీ– పాటకీ– మధ్య మధుర కంఠంతో శ్రీమతి ఆశాలత వ్యాఖ్యానం సభకొక ప్రత్యేక ఆకర్షణ. పాటకచేరీ పూర్తికాగానే సభ ప్రశంసాపూర్వక కరతాళ ధ్వనులతో ప్రతిధ్వనించింది. మహా కవయిత్రి, విదుషీమణి, వైస్ ఛాన్సలర్ ఆచార్య శ్రీమతి నాయని కృష్ణకుమారి గారి చేతులమీదుగా సన్మానం జరిగింది. ఆంధ్రుల అభిమాన నటుడు నటసామ్రాట్ డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావుగారు మెమెంటో అందించారు. ఆనందంతో వెలిగిపోతోంది నాదవినోదిని ముఖం – ఆమె కళ్ళు కొద్దిపాటి అంశాంతితో ఏదో వెతుకుతున్నట్లుగా వున్నాయి.

రెండో వరుసలో కూచున్న నా మనసు ఇదంతా చూసి సంతృప్తితో నిండిపోయింది. నాద నన్ను చూసి ఉండదు. "సింగిల్ ట్రాక్!" సభ ముగిసి మెట్లు దిగుతుండగా వెనక నుంచి "హలో!" అన్నాను.

# “తెలిచిరాజు” సాక్షిగా

— డా॥ సి. ఆనందారామం



నా గొంతు వినగానే దిగ్గున వెనక్కు తిరిగింది నాద. ఆమె కళ్ళు వెలిగాయి. నేను నవ్వాను. ప్రాణం లేచివచ్చినట్లు "నువ్వు వచ్చావా?" అంది.

"రాకుండా ఎలా ఉంటాననుకున్నావ్? కారు బయట పార్క్ చేశాను. రా! వెళ్దాం!" అన్నాను.

అప్పడే కోపం గుర్తు చేసుకున్న దానిలా కనుబొమలు చిట్లించింది.

"నేను రాను!"

"ప్లీజ్! మనం తీరిగ్గా పోట్లాడుకుందాం! ఇక్కడ కాదు. రా!" ఇంకేమి వాదించకుండా నాద ఒప్పకుంది. నాద వెంట అత్తయ్య, మావయ్యా వచ్చారు. వాళ్ళని కూడ మాతో రమ్మన్నాను. మాకు వేరే పని ఉంది ఆటోలో వస్తాంలే! మీరు వెళ్ళండి! అమ్మాయిని ఇంటిదగ్గర దింపుతావుగా!" అంది అత్తయ్య. చాలా రోజుల తర్వాత కలుసుకున్న మా ఇద్దరికీ ఏకాంతం కల్పించడానికే వాళ్ళిద్దరూ అలా వెళ్ళారని మా ఇద్దరికీ అర్థమయింది.

కారు రవీంద్రభారతి దాటేవరకూ నాద మాట్లాడలేదు – "చాలా బాగా పాడావు" అన్నాను, సంభాషణ ప్రారంభిస్తూ...

"నీతో, నీ ఫ్రెండ్ వైణికురాలు, వీణాదేవిని తీసుకురాలేదేం"

"వాట్!"

"తెలిచిరాజు...?"

"అవును" "తెలిచిరాజు– విశ్వనాథ సత్యనారాయణ గారి నవల!"

"నేనూ చదివాను కానీ ఈ ఒట్టేమిటి?"

"చదివానని తెలుసు డియర్! చదివి, అర్థం చేసుకోకుండా ఆ ఎంగిలి మాటలు, అరిగిపోయిన కూతలుగా పలికేవని తెలుసు... అందుకే! "తెలిచిరాజు" ఏమిటో నీకు కొంతలో కొంతైనా అనుభవంలోకి రావాలని, వీణాదేవిని సృష్టించాను – ఆమె వెంట పడ్డాను...."

"ఒక్క ముక్క అర్థమయితే నీ వీణాదేవి మీద ఒట్టు..."

నవ్వాను– కోపంలో కూడా అందంగా ఉంటుంది నాద – ఆమెలోని అమాయకత్వమే ఈ ఆకర్షణకి కారణం కావచ్చు...

"ఆ రోజు గుర్తుందా?... మనమంతా మా ఇంట్లో డాబా మీద వెన్నెల్లో కూచుని "వర్డ్ బిల్డింగ్" ఆడుకుంటున్నాం – దాదాపు పదేళ్ల

ఆ రోజు నాద వాళ్ళ ఊరికి బయలుదేరింది. పదేళ్ళ వయసు. పావడా, జాకెట్‌తో ముద్దుగా వుండేది.

కిందట!..."

"అవును అప్పడే పెద్దయిన తర్వాత ఏం చెయ్యాలనుకుంటున్నావ్?" అని ఒకరినొకరు ప్రశ్నించుకున్నాం!"

"కరెక్ట్! అప్పుడు నువ్వు గొప్ప సంగీత విద్వాంసురాలినయి పాటకచేరీ చేయాలని ఉంది" అన్నావు. అప్పడే నువ్వు సంగీత విద్వాంసురాలివి కావటానికి శాయశక్తులా సహకరించాలని అనుకున్నాను. ఆరోజు రైల్వే స్టేషన్ దగ్గర..." ఆగి నవ్వాను – నాద ముఖం ఎర్రబడి కారు విండోలోంచి బయటికి చూపులు తిప్పకుంది.

ఆరోజు నాద, వాళ్ళ ఊరికి బయలుదేరింది. పదేళ్ళ వయసు. పావడా, జాకెట్‌తో ముద్దుగా వుండేది. నేనూ మా నాన్నా స్టేషన్‌కి వీడ్కోలు ఇవ్వటానికి వెళ్ళాం. మా నాన్నా, మావయ్యా, బుక్‌స్టాల్ దగ్గరకెళ్ళి ఏవో పుస్తకాలు చూస్తున్నారు. నాద కంపార్ట్‌మెంట్ ఎక్కటానికి ప్రయత్నించి మెట్లు అందక ప్రయాసపడటంచూసి, ఆమె భుజాలు పట్టుకుని కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కించాను – ఒక్క క్షణకాలం ఆమె భుజాలను చుట్టి నాచేతులూ – నాముఖం కిందుగా, ఆమె ముఖం – ఆ అనుభూతి నన్ను కుదిపివేసింది. అప్పటికి నాకు పధ్నాలుగేళ్ళు – ప్రేమ, పెళ్ళి– మొదలైన విషయాల గురించి స్పష్టమైన అభిప్రాయాలు లేవు. పెద్ద వాళ్ళ మధ్య మా ఇద్దరికీ పెళ్ళి జరిగితే బాగుండునని మాటలు జరుగుతున్నట్లు ఇద్దరికీ తెలుసు... ఈ మాటలు తెలిసినప్పటినుంచీ, నాద నన్ను తప్పకు తిరగసాగింది. ఆమె తప్పకు తిరుగుతున్నకొద్దీ ఎలాగైనా వెంటబడి పట్టుకోవాలనిపించేంది – అది వయసుచేసే అల్లరి. అందుకే అలా కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కించాను. నిలువెల్లా వణుకుతూ ఒదిగి కూచుంది. రోషంతో రగులుతోంది. ఆ రోషాన్ని చూస్తే ముచ్చటేసింది. ఏ కాస్త అహం గాయపడ్డా అంత చిన్న వయసులోనే రోషంతో రగిలే ఆ ముఖం నన్ను చాలా ఆకర్షించింది. అమాయకత్వమూ, పట్టుదలా పోటీలు పడుతున్నాయి ఆ ముఖంలో! నాద వినోదినిని పెళ్ళి చేసుకోవాలనే నిర్ణయం ఆ క్షణంలో నాలో స్థిరపడింది.

ఆ తర్వాత ఎవరిదో బంధువుల పెళ్ళిలో నాద వినోదినిని మళ్ళీ కలుసుకున్నాను. – వోణీలు వేస్తోంది. సోగకళ్ళతో వాలుగా నన్నుచూసి మెరుపుతీగెలా మాయమయింది. ఇంటర్ చదువుతోంది. ఆ పెళ్ళిలో

## నిశ్శబ్దమెప్పుడూ స్తబ్దత కాదు

అక్షరమ్మీద అంత అక్కసెందుకు?
కలం మీద కన్నెర్ర ఎందుకు?
పువ్వుల్లాంటి అక్షరాల మీద
గండ్రగొడ్డళ్ళ దాడి
వెన్నెల్లాంటి అక్షరాలమీద
దోసిళ్ళతో అమావాస్యను నింపే వ్యర్థ ప్రయత్నం

పత్రికలపై పగబట్టడం
సరికొత్త రాజకీయ విన్యాసమిప్పుడు
నడివీధుల్లో హక్కుల్ని కాలరాయటం
'బహుజన సమాజపు' కొత్త తీరు
ఉరికొయ్యమీద అక్షరాల్ని
వేలాడదీయాలనుకోవడం వర్తమానసైజం
అక్షరాల్ని మిణుగుర్లనుకోవద్దు
గురిపెట్టిన తుపాకులవి
కలాలు రాలిపడిన శకలాలుకాదు
రాటుదేలిన నినాదాలు
నిశ్శబ్దమెప్పుడూ స్తబ్దత కాదు

(పాత్రికేయులపై కాన్షీరామ్‌దాడికి నిరసనగా)

రవికుమార్

నాద పాడింది. శాస్త్రీయ సంగీతం నేర్చుకుంటోంది. కంఠంలో మాధుర్యం ఉందికానీ, ఆమె మనసు తాను ఆలపిస్తోన్న సంగీతంలో లీనం కావటం లేదు – అందుకే పాట రక్తి కట్టలేదు. నా అంతట నేనే తన పాటని పొగుడుతానేమోనని నాద ఆశపడింది. నేను పొగడలేదు. ఇంటర్ చదువుతోన్నా, నాతో సూటిగా మాట్లాడకుండా తప్పించుకునే నాద నేను వింటుండగా మా చెల్లెలితో "గాయత్రీ! నా పాట ఎలా ఉందీ?" అని అడిగింది – గాయత్రిది కూడా నాదవినోదిని వయసే! నన్ను చూడగానే నాద తీసే పరుగుల వెనుక ఆమె మనసువేసే ఉరకలు దానికీ అర్థమవుతున్నాయి....

"అన్నయ్యా! నిన్నే! పాట ఎలా ఉందీ?" అంది.

నేను వెంటనే అందుకుని "కమ్మని కంఠంతో సన్నగా ఏదో కూస్తున్నట్లుగా ఉంది. "పాట"లాగా లేదు" అన్నాను–

నాద దిగ్గున తలెత్తింది. ఆ కళ్ళనిండా రోషం! ఏమాత్రమూ మాటపడలేని ఆ 'అహం' నాకెంతో ఇష్టం.

గిఱ్ఱున తిరిగి వెళ్ళిపోయింది.

తర్వాత నాకో ఉత్తరం రాసింది.

"శ్రీ యశస్వికి–

నమస్తే!

మీ విమర్శ– అదే నాపాట మీద మీ విమర్శ నాకు నిజమనిపించింది – నేనింకా చాలా కిందిస్థాయిలో ఉన్నాను. ఈ సంగీత కళలో నా ఆత్మను ఆవిష్కరించగలిగినపుడు మాత్రమే, నాకు పరిపూర్ణత సిద్ధి నిస్తుంది– అందుకే ప్రయత్నిస్తాను.

ఉంటాను,

నాద వినోదిని"

ఆ ఉత్తరం చదవగానే తల తిరిగినట్లయింది. అర్థంకాని "తెఱచిరాజు" నవలకు అయోమయపు వ్యాఖ్యానం–

"ఆ ఉత్తరం గుర్తుందిగా...?" అడిగాను.

"ఆ! అప్పటినుంచేగా, నీకు వీణమీద వ్యామోహం పెరిగింది?"

"అంతలా ఉంది, నీ తెలివి! వీణ అయితే గొప్పా? గాత్రమయితే తక్కువా? పరిణతి కళలో కనపరచాలి కానీ, సాధనాలతో ఏముంది?"

"మరి...నువ్వు ...."

"అది చెప్పటానికే నిన్ను కారులో రమ్మన్నాను– 'తెఱచిరాజు" నేనూ చదివాను. ఆ నవలలో "విశ్వనాథ" సంగీతము, నటన, సాహిత్యము– మూడు రంగాలుగా తీసుకుని కళాస్వరూపాన్ని కళాత్మకమైన నవలా రూపంలో పాఠకుల ముందు ఉంచారు. ఆయన మళ్ళీ మూడు దశలను చెప్పారు. మొదటిది ప్రకృత్యనుకరణం– కేవలం ఐంద్రియం– రెండవది భావానుభూతి– ఇది మానసికం– ఇక మూడవది కళా సరస్వతితో విలీనమయ్యే పారవశ్య దశ. ఇలాంటి పారవశ్య లక్షణం స్రష్టకు ఉన్నప్పుడే దానిని శ్రోతకు లేక పాఠకుడికి కలిగించగలడు–

"నువ్వు" నా ఆత్మను ఆవిష్కరించాలి!" అన్నావు– ఆత్మావిష్కరణ దశలో నీ ఆత్మ, నా ఆత్మ– అనే ఆలోచన వుంటుందా? కళా సరస్వతిలో స్రష్ట విలీనం కాగలిగినప్పుడు ఈ ప్రకృతిని చైతన్యోద్దీప్తం చేసే విశ్వాత్మ స్రష్టలో వైయిద్ధమై, శ్రోతలతో – లేక పాఠకులలో ప్రతిఫలిస్తుంది. మరింత సులభమైన మాటలలో చెప్పాలంటే, పాడేవాళ్ళూ, వినేవాళ్ళూ సమస్తమైన జగత్తునూ మరిచి కళలో విలీనమయ్యే దశ. దీనిని సినిమా డైరెక్టర్ కాశీవిశ్వనాథ్ గారు, 'సాగర సంగమం' సినిమాలో చూపించడానికి ప్రయత్నించారు. ......"

"యశస్వీ! నువ్వు "తెఱచిరాజు"ని ఇంత బాగా అర్థం చేసుకున్నావా? కానీ, దీనికీ వీణాదేవికీ ఏమిటి ముడి?"

"తెఱచిరాజు" నవలలోనే విశ్వనాథవారు సంఘర్షణలోనే కళ రాణి స్తుందని చెప్పారు. నీలో అలాంటి సంఘర్షణ రగిలించాలనే "వీణాదేవి" అనే కాల్పనిక ప్రియురాలిని సృష్టించుకొని, ఆవిడ వీణాగానం నాకిష్టం. ఆమెని పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాన"నీ రాశాను–

"నేను ఊహించినట్లే నువ్వు వీణాదేవికంటే గొప్ప పేరు తెచ్చుకోవాలని పట్టుదలతో కృషిచేశావు. నీలో చెలరేగుతున్న సంఘర్షణ సహజమైన నీ స్వర మాధుర్యానికి పదునుపెట్టింది. ఈ రోజు నువ్వు పాడుతోంటే, నీ మనసు ముందు ప్రేక్షకులు లేరు. పక్క వాయిద్యకారులు లేరు. నీ స్వరలహరి– నువ్వు తాదాత్మ్యమయిపోయిన దశ. అందుకే కచేరి రాణించింది. శాస్త్రం దృష్ట్యా కొన్ని చిన్న చిన్న లోపాలున్నా ఎవ్వరూ పట్టించుకోలేదు–"

కళ్ళు పెద్దవి చేసుకుని వింది నాదవినోదిని–

"అయితే, వీణాదేవి అబద్ధమా?"

"అక్షరాలా?"

"హమ్మ బాబోయ్! ఎంత ప్రమాదం తప్పింది?"

"ఏమిటి?"

"చెప్పెయ్యనా?"

"నీ యిష్టం!"

"చెప్పేస్తాను. క్షమిస్తే క్షమించు. లేకపోతే... నువ్వు వీణాదేవినిని చేసుకుంటానన్నావని కోపం వచ్చి, నేనూ నీకంటే గొప్పవాడిని పెళ్లి చేసుకోవాలనుకున్నాను–"

"వెతికావా, నా కంటే గొప్పవాడి కోసం?"

"వెతికాను– కానీ, నీకంటే, నా మనసును ఆకర్షించిన వాడు ఎక్కడా కనపడలేదు–"

రెండు చేతులలో ముఖం దాచుకుంది.

నవ్వాను, లోకాన్ని జయించినట్లు...


కోడలు పిల్లా - కొత్త సలహా




మురికి మటుమాయం చేతులు మండవు ఎక్కువ ఖర్చు లేదు

బావి నీటితోకూడా ఉపయోగించవచ్చును.



త్రిపుల్ ఎక్స్ XXX

సూపర్ పవర్ డిటర్జంట్ కేక్

డిస్ట్రిబ్యూటర్స్

భారతీ సోప్ వర్క్స్

ఇందిరాగాంధీ నగర్, 4వ లైను, (నల్లచెరువు) గుంటూరు-3.

ఫోన్: 225833, 223154

సలహా పంపిన ఈ వారం కోడలు పిల్ల:

సుసర్ల లత, మద్రాసు.

ఇలాంటి సలహాలు ఏ కోడలుపిల్లయినా మా కంపెనీ ఎడ్రసుకు కార్డుమీద పూర్తి ఎడ్రసుతో పంపవలెను. నచ్చినవి ప్రచురిస్తాం.